ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 03.10.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆర్థిక, సామాజిక అభివృద్ధి విధానాల రూపకల్పనలో, విధానకర్తలు క్షేత్రస్థాయి వాస్తవాలను అవగాహన చేసుకోవాలని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ కోరారు.
2. భారత్-అమెరికా ఆర్థిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో చార్టర్డ్ అకౌంటెంట్లు ముఖ్య భూమిక పోషిస్తారని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు.
3. మధ్యప్రదేశ్ భోపాల్ లో ఈరోజు జరిగే రాష్ట్ర స్థాయి గోపాలక్ సమ్మేళనంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పాల్గొంటారు.
4. ఆసియా క్రీడల్లో గోల్ఫ్, రికర్వ్ ఆర్చరీ వ్యక్తిగత విభాగాల్లో స్వర్ణ పతకాలు సాధించిన తొలి భారత మహిళలుగా ప్రణవి ఉర్స్, కుంకుమ్ మొహోద్ లు చరిత్ర సృష్టించాచారు.

-----------------------------

**VP KAUTILYA CONCLAVE**

ఆర్థిక, సామాజిక అభివృద్ధి విధానాల రూపకల్పనలో విధానకర్తలు క్షేత్రస్థాయి వాస్తవాలను అవగాహన చేసుకోవాలని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అన్నారు. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన 5వ కౌటిల్య ఆర్థిక సదస్సు 2026లో ఉపరాష్ట్రపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ... విధానాలు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా, సరళంగా ఉండాలని అన్నారు. దేశంలో కొనసాగుతున్న ఆర్థిక సంస్కరణలు, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్థిక, సామాజిక స్థితిస్థాపకతలను వేరు చేయలేమని,

అభివృద్ధి దేశంలోని అన్ని ప్రాంతాలకు, సమాజంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చాలని ఉపరాష్ట్రపతి అన్నారు.

**Byte – CP RADHAKRISHNAN**

**NSD**

-----------------------------

**GOYAL - ICAI**

భారత్-అమెరికా ఆర్థిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో చార్టర్డ్ అకౌంటెంట్లు కీలక పాత్ర పోషిస్తారని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. సరిహద్దు పన్నులు, నియంత్రణ, ఆర్థిక పాలన వంటి విషయాలలో వ్యాపారాలకు మార్గనిర్దేశం చేయడంతో పాటు, దేశీయ సంస్థలను ప్రపంచ పెట్టుబడులకు సిద్ధం చేయడంలో వారు ప్రధాన పాత్రను పోషిస్తారని తెలిపారు. చికాగో, మిచిగాన్, ఒహాయో చాప్టర్లకు చెందిన భారత చార్టర్డ్ అకౌంటెంట్స్ ఇన్‌స్టిట్యూట్ నాయకత్వం, సభ్యులతో జరిగిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సమావేశంలో భారత్-అమెరికా ఆర్థిక భాగస్వామ్య అవకాశాలను విస్తరించడంపై చర్చించినట్లు గోయల్ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు.

**NSD**

-----------------------------

**JITENDRA - SRS CONFERENCE**

రోగ నిర్ధారణ, చికిత్స సహా వైద్య రంగంలోని అన్ని విభాగాలలో రోబోటిక్స్ ఒక కీలక సాధనంగా మారుతోందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. సొసైటీ ఆఫ్ రోబోటిక్ సర్జరీ అంతర్జాతీయ సదస్సులో మంత్రి ప్రసంగిస్తూ... ఆరోగ్య సంరక్షణలో రోబోటిక్స్, AI, నానో సైన్స్ ఒక కచ్చితమైన వ్యవస్థను సృష్టిస్తాయని అన్నారు. వైద్య విభాగాలలో ఏఐ ని వినియోగిస్తున్నట్లే, భవిష్యత్తులో రోబోటిక్ వైద్యం రోబోటిక్ ఎండోక్రైనాలజీ రోబోటిక్ కార్డియాలజీ వస్తే సాంకేతికతలు ఆవిర్భవించవచ్చని పేర్కొన్నారు. జీనోమ్ ఇండియా

కార్యక్రమం గురించి ప్రస్తావిస్తూ, ఇప్పటికే 10 వేల మంది జన్యు క్రమాన్ని నిర్ధారించామని, భవిష్యత్తులో ప్రతి నవజాత శిశువు జన్యు క్రమాన్ని నిర్ధారిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.

**NSD**

-----------------------------

**GOYAL CEO ADM**

కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఈరోజు చికాగోలో ఆర్చర్ డేనియల్స్ మిడ్‌ల్యాండ్ (ADM) బోర్డ్ ఛైర్మన్, సీఈఓ- జువాన్ రికార్డో లూసియానోతో సమావేశమయ్యారు. భారత్ లో ADM ఉనికిని విస్తరించే మార్గాలు, పెట్టుబడి అవకాశాలపై తాము చర్చించినట్లు గోయల్ సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొన్నారు. వేగంగా విస్తరిస్తున్న భారత ఆహార శుద్ధి రంగం, ఆధునిక వ్యవసాయ వాల్యూ చైన్లు వంటివి అభివృద్ధి, సహకారానికి గణనీయమైన తోడ్పడుతున్నాయని చెప్పారు. ఆహార శుద్ధి రంగంలో సుస్థిర వృద్ధికి, దీర్ఘకాలిక సహకారానికి భారత్ అపారమైన అవకాశాలను అందిస్తుందని మంత్రి అన్నారు.

**NSD**

-----------------------------

**AMIT SHAH VISIT**

మధ్యప్రదేశ్ భోపాల్ లోని BHEL దసరా మైదానంలో ఈరోజు జరిగే రాష్ట్ర స్థాయి గోపాలక్ సమ్మేళనంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పాల్గొంటారు. అనంతరం సభనుద్దేశించి ప్రసంగిస్తారు. పశుసంరక్షణ రంగంలో విశేషంగా కృషి చేసిన మహిళా పశుపోషకులను అమిత్ షా సత్కరిస్తారు. డాక్టర్ భీమరావు అంబేద్కర్ కామధేను యోజన లబ్ధిదారులకు ఆమోద పత్రాలను పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమానికి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ హాజరవుతారు. పాల ఉత్పత్తి, పాడి రంగాన్ని ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో 35 వేల మందికి పైగా పశుపోషకులు, పాడి సహకార సంఘాల సభ్యులు హాజరవుతారు.

**NSD**

-----------------------------

**MAHA SONOWAL**

ఓడల నిర్మాణం, సముద్ర సామర్థ్యంలో స్వయం సమృద్ధి సాధించడంలో భారత షిప్పింగ్ కార్పొరేషన్ కీలక పాత్ర పోషించాలని కేంద్ర ఓడరేవుల, షిప్పింగ్ శాఖమంత్రి శర్బానంద సోనోవాల్ పిలుపునిచ్చారు. నిన్న జరిగిన SCI 65 ఏళ్ల ఆవిర్భావ దినోత్సవం లో మంత్రి మాట్లాడుతూ... దేశ ఇంధన వాణిజ్య భద్రతను కాపాడటంలో, ముఖ్యంగా ఇటీవలి హార్మోజ్ జల సంధి సంక్షోభం సమయంలో SCI పోషించిన పాత్రను మంత్రి కొనియాడారు. సముద్రయాన అమృత కాల్ విజన్ 2047 కింద 2047 నాటికి నౌక నిర్మాణంలో అగ్రగామిగా నిలవాలన్న భారత్ ఆశయానికి జాతీయ నౌకాదడం కేంద్ర బిందువు అని అన్నారు.

**NSD**

-----------------------------

**CULTURE MIN.- E AUCTION**

ప్రధానమంత్రికి అందించిన బహుమతులు, జ్ఞాపికల 8వ విడత ఈ-వేలం గడువును ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించారు. ఈ విడతలో  ఢిల్లీ నగర విభిన్న కోణాలను ప్రతిబింబించే 30 రకాల జ్ఞాపికలు అందుబాటులో ఉన్నాయని కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ తెలిపింది. వీటిలో తొమ్మిది ఫోటో ఫ్రేమ్‌లు, తొమ్మిది జ్ఞాపికలు, ఆరు విగ్రహాలు, శిల్పాలు ఉన్నాయి. అలాగే రెండు ఢిల్లీ మెట్రో నమూనాలు, ఒక క్రీడా జ్ఞాపిక, ఆధ్యాత్మిక వస్తువులు, పెయింటింగ్, కళాఖండాలు, చేతివృత్తుల వస్తువులు ఈ సేకరణలో ఉన్నాయి. రోహిణిలోని విద్యార్థి నుంచి ఢిల్లీ మెట్రో, శాసనసభ, నూతన పార్లమెంట్ వరకు ఢిల్లీలోని విభిన్న కథనాలను ఈ జ్ఞాపికలు తెలియజేస్తున్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ వేలం ద్వారా వచ్చే ఆదాయాన్ని 'నమామి గంగే' ప్రాజెక్ట్‌కు కేటాయించడం ద్వారా ఈ జ్ఞాపికలకు ఒక విశిష్ట ప్రజా ప్రయోజనాన్ని కలిగిస్తున్నట్లు వెల్లడించింది.

**NSD**

-----------------------------

**ASIAN GAMES**

జపాన్‌లో జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారులు తమ అద్భుత ప్రదర్శనతో బాక్సింగ్, రెజ్లింగ్, గోల్ఫ్, ఆర్చరీ విభాగాల్లో 18 స్వర్ణ పతకాలను కైవసం చేసుకున్నారు. మహిళల వ్యక్తిగత రికర్వ్ ఈవెంట్‌లో కుంకుమ్ మొహోద్, ఉత్కంఠభరితమైన షూట్-ఆఫ్‌లో దక్షిణ కొరియాకు చెందిన ఓ యెజిన్‌ను ఓడించి బంగారు పతకం సాధించారు. వ్యక్తిగత రికర్వ్ ఈవెంట్‌లో ఆసియా క్రీడల పతకం గెలిచిన తొలి భారత మహిళగా చరిత్ర సృష్టించారు. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ లో స్థానాన్ని ఖాయం చేసుకున్నారు. ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన తొలి భారత మహిళా గోల్ఫ్ ఛాంపియన్‌గా ప్రణవి ఉర్స్ సంచలనం సృష్టించారు. ఫైనల్ రౌండ్‌లో కేవలం ఒక స్ట్రోక్ స్వల్ప ఆధిక్యాన్ని నిలబెట్టుకుని ఈ చారిత్రాత్మక ఘనతను సాధించారు. అదితి అశోక్, దీక్షా దాగర్ లతో పాటు భారత జట్టుకు రజత పతకాన్ని అందించడంలోనూ కీలక పాత్ర పోషించారు. కాగా, 2002లో శివ్ కపూర్ పురుషుల వ్యక్తిగత విభాగంలో స్వర్ణం సాధించారు.

**NSD**

------------------------------

**ASIAN GAMES CRICKET - IND vs PAK**

ఆసియా క్రీడల క్రికెట్‌లో భాగంగా జపాన్‌లోని నిస్షిన్‌లో భారత్, పాకిస్తాన్ మధ్య జరుగుతున్న ఫైనల్ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 211 పరుగులు చేసింది. 212 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్ కడపటి వార్తలు అందే సమయానికి 7 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 43 పరుగులతో ఆడుతోంది.

**NSD**

------------------------------

**CRICKET - IND vs WI**

మూడు వన్డే మ్యాచ్ ల క్రికెట్ సిరీస్ లో భాగంగా ఈరోజు న్యూ చండీగఢ్‌లోని మహారాజా యాదవీంద్ర సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగే మూడో వన్డే మ్యాచ్ లో భారత్,

వెస్టిండీస్‌తో తలపడుతుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతుంది. తొలి రెండు మ్యాచ్‌లలో విజయం సాధించి సిరీస్ ను 2-0 తేడాతో కైవసం కేసుకున్న భారత్ క్వీన్ స్వీప్ చేయాలని భావిస్తోంది.

**NSD**

-----------------------------

**IMD-WEATHER**

అరుణాచల్ ప్రదేశ్‌లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, కేరళం, మాహే, లక్షద్వీప్, పశ్చిమ బెంగాల్, సిక్కింలో కూడా ఇలాంటి పరిస్థితులే నెలకొంటాయని తెలిపింది. కొంకణ్, గోవాలో ఈరోజు వేడి, తేమతో కూడిన వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

-----------------------------

**REV SHAH NAVPREET SINGH**

మాదకద్రవ్యాల స్మగ్లర్ నవప్రీత్ సింగ్‌ను తుర్కియే భారత్ కు అప్పగించడంతో, భారత్ ఒక చారిత్రాత్మక మైలురాయిని సాధించిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. నవప్రీత్ సింగ్, నవాబ్ విర్క్ అనే నకిలీ గుర్తింపుతో తుర్కియే పౌరసత్వం పొంది, ఆఫ్ఘనిస్తాన్ నుండి భారత్ కు హెరాయిన్, మెథాం ఫేటమిన్‌లను అక్రమంగా రవాణా చేస్తూనే ఉన్నాడని అమిత్ షా సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. ఏజెన్సీలు అతని అసలు గుర్తింపును బయటపెట్టేందుకు, అతని ఆచూకీ కనుగొని, దేశ బహిష్కరణను ఖరారు చేశాయని మంత్రి అన్నారు.

**NSD**

-----------------------------

**HORMUZ INDIANS RESCUED**

హార్ముజ్ జలసంధిలో కువైట్ కు చెందిన ట్యాంకర్ పై క్షిపణి దాడి జరగడంతో ఐదుగురు భారతీయ పౌరులను ఒమన్ అధికారులకు రక్షించారు.

**NSD**

-----------------------------

**SJ::ANJALI MP-I 03.10.2026**

**AMIT SHAH VISIT**

Madhya Pradesh is holding a major event today to promote milk production and the dairy sector. Union Home and Cooperation Minister Amit Shah and Chief Minister Dr. Mohan Yadav will attend the Gau Palak Sammelan in Bhopal.

**[CAPSULE - ABHINAV]**

***A state-level Gau Palak Sammelan is being held today at the BHEL Dussehra Maidan in Bhopal. Union Home and Cooperation Minister Amit Shah will address the gathering. Chief Minister Dr. Mohan Yadav will also attend the event. Amit Shah will honour women cattle farmers who have done good work in the field of animal husbandry. He will also distribute approval letters to beneficiaries of the Dr. Bhimrao Ambedkar Kamdhenu Yojana.***

***More than 35,000 cattle farmers and members of dairy cooperatives are expected to attend the event. Cattle farmers from Bhopal, Sehore, Betul, Rajgarh, Harda, Guna, Ashoknagar, Vidisha and several other districts will take part in the programme.Milk producers associated with the Bhopal and Indore milk unions will also receive bonus payments. Several dairy projects will also be launched, including a dairy plant worth 255 crore rupees in Ujjain and a facility related to milk products in Bhopal. Abhinav Goel, Akashvani News, Bhopal.***

**ABHINAV GOEL, BHOPAL, MAIL, 0738**

**SJ::ANJALI DP-I 03.10.2026**

**GOYAL- CEO ADM**

Commerce and Industry Minister Piyush Goyal today met Chair of the Board and CEO of Archer Daniels Midland (ADM) Juan Ricardo Luciano in Chicago. In a social media post, Mr Goyal said that they discussed avenues to expand ADM's presence and investment opportunities in India. The Minister highlighted India's rapidly expanding food processing sector, modernising agricultural value chains and large consumer base as key areas offering significant potential for growth and collaboration. He said that that India offers tremendous potential for sustainable growth and long-term collaboration in the food processing sector.

**SHIVANG/ 0823**

**SJ** **MP-II**
**03/10/2026**
**ASIAN GAME- GOLF**

Pranavi Urs became the first Indian woman golfer to win a gold medal in the Asian Games, holding on to a slender one stroke lead in the final round to achieve the historic feat. She also helped the country claim the team silver.

The 23-year-old from Mysore sent in three birdies to recover from a horrendous triple bogey on the third hole, which had wiped away her three-stroke overnight lead.

With a final round score of even-par 70, she ended with a total of 15-under 265 for four days, a stroke ahead of the pack.

Her performance also became a crucial factor in giving India the team silver alongside Aditi Ashok (67 in final round) and Diksha Dagar (77 in final round).

Pranavi's medal was India's first gold since the 2002 men's individual top honours bagged by Shiv Kapur.

**NET/0957/HRS**

**BISHAL** **DP-I**
**03.10.2026**

**REV SHAH-NAVPREET SINGH**

Union Home Minister Amit Shah has said that the government has achieved a historic milestone by securing the deportation of hardened narco-trafficking kingpin Navpreet Singh from Türkiye. In a social media post, Mr Shah said that Navpreet Singh continued to smuggle heroin and

methamphetamine to India from Afghanistan by obtaining Turkish citizenship under the fake identity of Navab Virk.

The Minister said that agencies tracked him down, ripping apart veil after veil to unmask his true identity, and secured his deportation. He said, today the narco-trafficking kingpin has been brought back to India and put behind bars in connection with cases involving drug trafficking and other crimes he is accused of. Congratulating all the agencies for the success, he said that Prime Minister Narendra Modi's government is committed to destroying every narco-cartel before **December** 2029.

**<><> RISHU/1026 HRS**

**SJ** **MP-I** **03.10.2026**

**GOYAL- ICAI**

Commerce and Industry Minister Piyush Goyal has said that Chartered Accountants have a pivotal role in strengthening India-US economic partnership by helping businesses navigate cross-border taxation, regulatory compliance and financial governance, while making Indian enterprises investment-ready for global capital. He said this during an interaction with the leadership and members of the Institute of Chartered Accountants of India, from Chicago, Michigan and Ohio Chapters. In a social media post, Mr Goyal said that during the meeting expanding opportunities in the India-US economic partnership were deliberated. He said that India’s economic momentum, marked by strong GDP growth and record foreign direct investment inflows, reflects Prime Minister Narendra Modi’s vision of a confident, self-reliant and globally competitive India.

**SHIVANG/0824 HRS**

**BISHAL** **DP-I** **03.10.2026**

**VP-KAUTILYA CONCLAVE (EARLY)**

Vice-President CP Radhakrishnan today stressed the need for policymakers to understand the ground realities while framing policies for economic and social development. The Vice-President was addressing the

5th Kautilya Economic Conclave 2026 in New Delhi. Mr Radhakrishnan said that policies should be flexible enough to adapt to changing situations and ensure their implementation. The Vice President noted that India's ongoing economic reforms are rooted in the country's democratic traditions and the process of consensus- building. He said that economic resilience cannot be separated from social resilience and development must benefit all sections of society and every region of the country.

**S/B-CP RADHAKRISHNAN**

**><>SHIVANG/PH/RISHU/1001 HRS**

**BISHAL DP-II 03.10.2026**

**CRICKET - IND vs WI**

In Men's Cricket, India will look to complete a series whitewash against the West Indies when the two sides meet in the third ODI at the Maharaja Yadavindra Singh International Cricket Stadium in New Chandigarh this afternoon. The match will begin at 2 PM IST.

India lead the three-match series 2-0 after comfortable wins in the first two games. In the opening ODI, India won by eight wickets, with centuries from Shubman Gill and Virat Kohli. In the second ODI, India chased down 405, recording their highest-ever successful run chase in ODIs.

**RR/NET/1101**

**BISHAL DP-II 03.10.2026**

**HORMUZ INDIANS RESCUED**

Five Indian nationals were rescued after a Kuwait-flagged tanker was struck by a projectile in the Strait of Hormuz. The Indian Embassy in Oman said in a post on X today that it coordinated the rescue of the five Indians on board the MT Kazimah III, who were safely brought ashore. The mission thanked Omani authorities for their continued support and assistance during the rescue operation.

Several commercial vessels carrying Indian seafarers have come under attack amid escalating tensions in West Asia. The Strait of Hormuz is a narrow sea passage connecting the Persian Gulf with the Gulf of Oman and the Arabian Sea.

**RR/NET/1115**